# గర్భోపనిషత్తు

– డా. కోగంటి రామానుజాచార్యులు

**ఉపోద్ఘాతము :**

యద్గర్భోపనిషద్వేద్యం గర్భస్య స్వాత్మబోధకమ్।
శరీరాపహ్నవాత్సిద్ధం స్వమాత్రం కలయే హరిమ్॥

గర్భస్థశిశువు యొక్క యోచనారీతి, గర్భాధారణ ప్రకారం, శరీరము పొందినందుకు ఉపయోగించుకొనవలసిన విధి, జీవితయజ్ఞతత్త్వము.. మొదలైన విశేషాలు"గర్భోపనిషత్"లో సవిస్తరంగా ప్రతిపాదించబడినవి.

ఈ భౌతికదేహము ఐదువస్తువులతో తయారైనది. పంచ కర్మేంద్రియములు, పంచ జ్ఞానేంద్రియములు కలిగినదై వర్తిస్తోంది. ఆరింటిని ఆశ్రయించి ఉంటుంది. ఆరు గుణములతో కూడి ఉంటుంది. సప్తధాతువులు ఇందులో ఉన్నాయి. మూడు మలములు, మూడు యోనులు కలిగి ఉన్నది. (భక్ష్య–భోజ్య–చోహ్య–లేహ్యములనబడే) నాలుగురకాల ఆహారాలను ఇది స్వీకరిస్తూ ఈ దేహము జీవనము కొనసాగిస్తోంది.

**పంచాత్మకము అనగా ?**

(1) పృథివి (భూమి) (2) ఆపః(జలము) (3) తేజస్సు (4) వాయువు (5) ఆకాశము–వీటినే 'పంచాత్మకము' అనే పేరుతో చెప్పుచున్నారు. ఈ ఐదు కూడా ఈ శరీరనిర్మాణమునకు మూలపదార్థములు. ఈ శరీరములో అవి ఏఏ రూపములుగా ఉన్నాయి? శరీరంలో కఠినంగా ఉండేది పృథివి, ద్రవముగా ఉండేది ఆపః, ఉష్ణముగా ఉండేది తేజస్సు, స్పందన కలిగించేది వాయువు, ఆకాశము–వృద్ధి చేయునది. ఇలా మన శరీరంలో పంచభూతములు, పంచజ్ఞానేంద్రియ, పంచకర్మేంద్రియములు వాటి

విషయములు ఉన్నాయి. ఈ దేహములో ఆయాశక్తులు ఇంద్రియములయందు ప్రవర్తిస్తూ, వివిధ విధులు నిర్వర్తిస్తున్నాయి. చెవులు, చర్మము, కళ్లు మొదలైనవి ఇంద్రియశక్తులకు ద్వారములు, ఉపకరణములుగా కూడా ఉన్నాయి. ఉదా:- ఆకాశము నుండి శబ్దము. దాని విషయత్వము కొరకు—చెవులు, వాయువు నుండి స్పర్శ — అది అనుభూతంగా నిర్వర్తించేది-త్వక్ చర్మము. ఈ విధంగా ఈ శరీరంలో వివిధ జ్ఞానేంద్రియములు, కర్మేంద్రియములు వాటివాటి క్రియావిశేషధర్మాలలో ప్రవర్తిస్తూ ఉన్నాయి. "అంతరంగచతుష్టయము" అను మనో, బుద్ధి, చిత్త, అహంకారములు ఆయా సంబంధితమైన విశేషాలలో, విషయాలలో వర్తిస్తూ ఉన్నాయి. ఉదా-(బుద్ధ్యా బుద్ధ్యతి నిశ్చినోతి) 'బుద్ధితో' గ్రహించటము, అర్ధంచేసుకోవటము, 'మనస్సు'తో సంకల్పములు నిర్వర్తించటము, 'చిత్తము'తో ఇష్టానిష్టములను గుర్తించటము, అహమ్-భావనా-క్రియా-సంకల్పనాకార్య విశేషాలన్నీ నిర్వర్తిస్తోంది.

### రసా షట్(6) ఆశ్రయమ్

దేహము - '6' రసా స్వాదనలతో ప్రవర్తిస్తున్నది. ఈ '6' రసాలు రుచులు- తీపి (మధురం), పులుపు (ఆమ్ల), ఉప్పు(లవణ), కారము(కటు), వగరు(కషాయ), చేదు(తిక్త).

అలాగే దేహము స్థితిగతులకు సంబంధించిన ఆరు(షట్) భావవికారాలను తనయందు అనునిత్యమునిర్వర్తించుకుంటుంది. (1) అస్తి-ఉనికి, (2) జాయతే-పుట్టటము, (3) వర్ధతే-ఎదగటము, (4) పరిణామము-మార్పు, (5) ఉపక్షయము-క్షీణించుట, (6) వినశ్యతి-నాశనముపొందుట.

ఈ దేహములో ('షట్') ఆరుచక్రములు శక్తిస్థానములై ఆయా ఆరునాడులను ఆశ్రయించినవై ఉన్నాయి. అలాగే ఈ దేహములో కామాది ఆరు అవగుణములు, శమాది ఆరు సద్గుణాలు,..

ఈ ఆరుషడంగములు, యోగసాధన యొక్క 'ఆరు' అంగములు. ఇవన్నీ వాటివాటి కార్యములతో దేహములో యోగిని సముచితంగా తీర్చిదిద్దగలవు.

ఈ దేహములో కంఠం నుండి వచ్చే నాదము '7' సంగీతనాదములను జనింపజేస్తున్నాయి.

ఈ దేహములో ఏడు(7) ధాతువులు (శుక్లము, బొమికలు..), ఏడురంగులతో ఆయాధాతువులు (శుక్లము–తెలుపు, రక్తము–ఎరుపు) ఉంటున్నాయి. దేహంలో బాహ్యద్రవ్యములు (ఆహార పదార్థములు మొదలగునవి) ప్రవేశించగానే రసతత్త్వ స్పందన జరుగుచున్నది. అనేక ధాతుక్రమ భూతపదార్థాలు ఏర్పడి వృద్ధి పొందుచున్నాయి.

దేహములో 'ఆరు' విధములగు రసములు జనిస్తున్నాయి. దేహములోని రసము నుండి రక్తము, రక్తము నుండి మాంసము, మాంసము నుండి క్రొవ్వు, క్రొవ్వు నుండి ఎముకలు, ఎముకల నుండి మజ్జ, మజ్జ నుండి శుక్లము ఏర్పడుచున్నాయి. శుక్ల–శోణితసంయోగముచే (పురుషాంశ–స్త్రీ అంశలచే) గర్భము కలుగుచున్నది.

## గర్భధారణ

ప్రజాపతియగు బ్రహ్మదేవుని సృష్టి నియమానుసారంగా 'ఋతు' కాలంలో స్త్రీ–పురుషుల సంయోగము చేత పురుషుని నుండి శుక్లము, స్త్రీ నుండి శోణితము ఈ రెండు స్త్రీగర్భంలో కలసినపుడు ఒక్కరాత్రి గడవగానే అది మీగడ వంటి ముద్ద అగుచున్నది. ఆ మీగడవంటి ముద్ద ఏడురాత్రులు గడచేసరికి ఒక బుడగగా ఏర్పడుతుంది. పదిహేను రోజులకు ఆ బుడగ ఒకపిండము (ద్రవపుముద్ద) ఆకారముగా మారుతుంది. ఒక నెలరోజులకు పల్చగా ఉన్న ఆ పిండము గట్టిపడుతుంది. రెండు(2)నెలల కాలం గడుస్తున్న సమయానికి ఆ పిండపు ముద్దకు శిరోభాగంఏర్పడుతుంది. మూడు(3)

నెలలకు పిండమునకు కాళ్లు, చేతుల ఆకారాలు తయారగుచున్నాయి. ఈ విధంగా ఇంకా ఎన్నో విశేషాలతో గర్భస్థ శిశు నిర్మాణం సవివరంగా ప్రతిపాదించబడినది.

**శిశు స్త్రీ పురుష లింగధారణ**

**గర్భస్థపిండము.. పితృరేతో అతిరేకాత్పురుషోభవతి...** పుంలింగ శిశువుగా, స్త్రీలింగ శిశువుగా, స్త్రీపురుషో భయలక్షణములు కలిగి ఉండి, నపుంసక శిశువుగా అయ్యే విధానం చెప్పబడినది.

శిశు మానసిక ప్రవృత్తి, స్వరూపస్వభావములు కాల దేశ క్రియా ద్రవ్యభోగ ఉపాధిభిః ఉపచిత అపచిత, అనూరూప–అననురూప మూర్తయో భవంతి.

తల్లితండ్రుల రూపురేఖలను, గుణములను అనుసరించి కొంతవరకు శిశువుల రూపురేఖలు, స్వభావాలు ఉంటూ ఉంటాయి. గర్భమున జనించు శిశువులో 'నూతనహృదయవ్యవస్థ' అంతా ఏర్పడుతుంది. తల్లితండ్రులు సంభోగ సమయానికి ముందుగాని, సంభోగ సమయానికిగాని వారి ప్రవృత్తులనుబట్టి సంతానం సాత్విక–దైవీగుణ సంపన్నులుగా, వికృత గుణవంతులుగా, బలహీనులు, వికలాంగులుగా, శారీరకమానసిక అనారోగ్యవంతులుగా, ఉత్తమ అల్పదేహములుగా ఎలా జన్మిస్తారనే .. అనేక విశేషాలు చెప్పబడినది.

**కవలపిల్లలు**

**యమళ (కవల) పిల్లలు: అన్యోన్యవాయు పరిపీడితానామ్ శుక్ల ద్వైవిధ్యే యమళా భవతః॥**

కొన్ని కొన్ని సందర్భాలలో దంపతుల దేహములోని తీవ్రవాయు (పరస్పర భావా వేశ సందోహములచే పరస్పరము వాయు పీడితులగుచున్నప్పుడు) శుక్ల

శోణితములు రెండు రెండు విభాగాలుగా విడిపోయి, ఆ దంపతులకు కవలపిల్లలు (జంటపిల్లలు) కలగటం జరుగుతోంది. అత్యధికంగా (Maximum) మానవులలో ఐదు(5) అండముల వరకుఉండవచ్చును.. రెండుకు మించిన సంఖ్యగల అండములు వేలాదిమందిలో ఒక్కొక్కరిలో ఉండటం జరుగుతోంది. పిండధారణ సమయంలో పిండము అనేకసార్లు రేతస్సు సేవించటం చేత ఒక్కొక్క శిశువులో అంగములు మామూలుగా కాకుండా.... అధికంగా ఉండటం జరుగుతోంది. అన్యాపదేశముగా సంభోగము జరుపినప్పుడు కొన్నిసార్లు యుగ్మములు (చర్మపుముడతలు) అధికంగాఉండే శరీరము నిర్మితమౌతోంది. ఇదంతా అనిర్వచనీయమగు, అప్రతిహతమగు ప్రకృతివైపరీత్య చమత్కారములు.

## గర్భస్థ శిశు మానసికస్థితి

శరీరములో పంచభూతములు – మనస్సు – బుద్ధి – అహంకారము.. అనే అష్టవిధ ప్రకృతి తొమ్మిదవ నెలలో క్రియాశీలంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఇక అప్పుడు తన పూర్వపుదేహముల జాతి–జన్మ–కర్మలను శుభ–అశుభ విశేషాలను స్మరిం చటం, విచారణచేయటం, ప్రారంభిస్తాడు..

## గర్భవాసం – జన్మదుఃఖమ్

పూర్వం అనేక జన్మలలో తల్లిగర్భంలో పిండముగాఉండి, ఇంకా బాల్య, కౌమార, యౌవన, వార్ధక్య దశలలో దుష్టకార్యాలు చేసి ఎన్నో దుఃఖాలుపొందాను, ధర్మములు, మార్గ ములుఅయినట్టి యోగ జ్ఞానసాధనలు ఆశ్రయించ కుండానే బ్రతుకులు గడచిపోయాయి. ఈయోని నుండి ఎలాగైనా బయటపడితేచాలు ఆచార్యులను ఆశ్రయించి ఆత్మజ్ఞాన సముపార్జనకై యత్నిస్తూ జీవితావకాశమును సద్వినియోగపరచుకుంటాను అని భావిస్తాడు. జన్మించిన తరువాత మరలా మాయలో పడుతున్నాడు.

### శరీరమే యజ్ఞరూపము

ఈ దేహధారణ యజ్ఞరూపముగా ఉన్నది, దేహయజ్ఞమునందు హృదయము- దక్షిణాగ్నిస్థానము., ఉదరము - గార్హపత్యాగ్నిస్థానము, ముఖము- ఆహవనీయాగ్ని స్థానము, పురుషుడు (జీవుడు) ఈ 'జీవితము' అనేయజ్ఞమునకు - యాగకర్త, యజమాని.

### గర్భస్థశిశునాడీ వ్యవస్థ- ప్రాణశక్తి

గర్భములో ఉన్నప్పుడు ఆ శిశువు యొక్క"మూల-ప్రాణశక్తి" మొదలైన శక్తితత్వాలన్నీ బ్రహ్మనాడియందే ఉండి, ఆశిశువు తల్లిగర్భమునుండి బయటకు వచ్చునపుడు, శిరస్సు అధో ముఖముగా వుండగా ఆ మూల ప్రాణశక్తులు హృదయస్థానములో ప్రవేశించి, అక్కడ ప్రతిష్ఠితమగుచున్నాయి

### యోగాభ్యాసులు

మహనీయులు ఈ దేహమును సాధనంగా చేసుకొని యోగాభ్యాసముచే, భగవదుపాసనతో దేహముమీద, ఐహిక విషయములపట్ల వైరాగ్యమును పొంది పరమపరుషస్థానమును తెలుసుకొనుటకై ప్రయత్నించి మోక్షాన్ని పొందగలరు.

శ్రీపిప్పలాదమహర్షిచే ప్రబోధించబడిన ఈగర్భోపనిషత్ దేహతత్వము- మోక్ష మార్గముల గురించి చెప్పే మోక్షశాస్త్రము.

స్వస్తి

# గర్భోపనిషత్

శ్లో. యద్గర్భోపనిషద్వేద్యం గర్భస్య స్వాత్మబోధకం ।
శరీరాపహ్నవాత్సిద్ధం స్వమాత్రం కలయే హరిం ॥

ఓం సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై ।
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ గర్భోపనిషత్ ప్రారంభః**

ఓం పంచాత్మకం పంచసు వర్తమానం షడాశ్రయంషడ్గుణయోగయుక్తం ।
తత్సప్తధాతు త్రిమలం ద్వియోనిచతుర్విధాహారమయం శరీరం ॥

భవతి పంచాత్మకమితి కస్మాత్, పృథివ్యాపస్తేజోవాయురాకాశమితి ।
అస్మిన్పంచాత్మకేశరీరే కా పృథివీ కా ఆపః కిం తేజః కో వాయుః కిమాకాశం ।
తత్ర యత్కఠినం సా పృథివీ యద్ద్రవం తా ఆపో యదుష్ణం
తత్తేజో యత్సంచరతి స వాయుః యత్సుషిరం తదాకాశమిత్యుచ్యతే ॥

తత్ర పృథివీనామధారణే ఆపః పిండీకరణే తేజః ప్రకాశనే
వాయుర్వ్యూహనే ఆకాశమవకాశప్రదానే । పృథుస్తు శ్రోత్రే
శబ్దోపలబ్ధౌ త్వక్ స్పర్శే చక్షుషీ రూపే జిహ్వా రసనే
నాసికాఽఽఘ్రాణే ఉపస్థశ్చానందనేఽపానముత్సర్గే బుద్ధ్యా
బుద్ధ్యతి మనసా సంకల్పయతి వాచా వదతి ।
షడాశ్రయమితికస్మాత్ మధురామ్లలవణతిక్తకటుకషాయరసాన్విందతే ।
షడ్జర్షభగాంధారమధ్యమపంచమధైవతనిషాదాశ్చేతి ।
ఇష్టానిష్టశబ్దసంజ్ఞాప్రణిధానాద్దశవిధా భవంతి ॥ ॥ 1 ॥

శుక్లో రక్తః కృష్ణో ధూమ్రః పీతః కపిలః పాండుర ఇతి ।
సప్తధాతుకమితి కస్మాత్ యథా దేవదత్తస్య ద్రవ్యాదివిషయా
జాయంతే ।। పరస్పరం సౌమ్యగుణత్వాత్ షడ్విధో రసో
రసాచ్ఛోణితం శోణితాన్మాంసం మాంసాన్మేదో మేదసః
స్నావా స్నావ్నోఽస్థీన్యస్థిభ్యో మజ్జా మజ్జ్ఞః శుక్రం
శుక్రశోణితసంయోగాదావర్తతే గర్భో హృది వ్యవస్థానీతి ।
హృదయేఽన్తరాగ్నిః అగ్నిస్థానే పిత్తం పిత్తస్థానే
వాయుః వాయుస్థానే హృదయం ప్రాజాపత్యాత్క్రమాత్ ॥ ॥ 2 ॥

ఋతుకాలే సంప్రయోగాదేకరాత్రోషితం కలిలం భవతి
సప్తరాత్రోషితం బుద్బుదం భవతి అర్ధమాసాభ్యంతరేణ పిండో
భవతి మాసాభ్యంతరేణ కఠినో భవతి మాసద్వయేన శిరః
సంపద్యతే మాసత్రయేణ పాదప్రవేశో భవతి ।
అథ చతుర్థే మాసే జ్గుల్యజఠరకటిప్రదేశో భవతి ।
పంచమే మాసే పృష్ఠవంశో భవతి ।
షష్ఠే మాసే ముఖనాసికాక్షిశ్రోత్రాణి భవంతి । సప్తమే
మాసే జీవేన సంయుక్తో భవతి । అష్టమే మాసే సర్వసంపూర్ణో
భవతి । పితూ రేతోఽతిరిక్తాత్ పురుషో భవతి । మాతుః
రేతోఽతిరిక్తాత్స్త్రియో భవంత్యుభయోర్బీజతుల్యత్వాన్నపుంసకో
భవతి । వ్యాకులితమనసోఽన్ధాః ఖంజాః కుబ్జా వామనా
భవంతి । అన్యోన్యవాయుపరిపీడితశుక్రద్వైధ్యాద్ద్విధా
తనూః స్యాత్తతో యుగ్మాః ప్రజాయంతే ॥
పంచాత్మకః సమర్థఃపంచాత్మికా చేతసా బుద్ధిర్గన్ధరసాది

జ్ఞానా ధ్యానాత్త్రమక్షరం మోక్షం చింతయతీతి ।
తదేతదేకాక్షరం జ్ఞాత్వాఽష్టౌప్రకృతయః షోడశ వికారాః
శరీరే తస్యైవ దేహినాం । అథ మాత్రాఽశితపీతనాడీసూత్రగతేన ప్రాణ
ఆప్యాయతే । అథ నవమే మాసి సర్వలక్షణసంపూర్ణో భవతి పూర్వజాతీః స్మరతి
కృతాకృతం చ కర్మ భవతి శుభాశుభం చ కర్మ విందతి ॥ ॥ 3 ॥

నానాయోనిసహస్రాణి దృష్ట్వా చైవ తతో మయా ।
ఆహారా వివిధా భుక్తాః పీతాశ్చ వివిధాః స్తనాః ॥

జాతస్యైవ మృతస్యైవ జన్మ చైవ పునః పునః ।
అహో దుఃఖోదధౌ మగ్నో న పశ్యామి ప్రతిక్రియాం ॥

యన్మయా పరిజనస్యార్థే కృతం కర్మ శుభాశుభం ।
ఏకాకీ తేన దహ్యామి గతాస్తే ఫలభోగినః ॥

యది యోన్యాం ప్రముంచామి సాంఖ్యం యోగం వా సమాశ్రయే ।
అశుభక్షయకర్తారం ఫలముక్తిప్రదాయకం ॥

యది యోన్యాం ప్రముంచామి తం ప్రపద్యే మహేశ్వరం ।
అశుభక్షయకర్తారం ఫలముక్తిప్రదాయకం ॥

యది యోన్యాం ప్రముంచామి తం ప్రపద్యే
భగవంతం నారాయణం దేవం ।
అశుభక్షయకర్తారం ఫలముక్తిప్రదాయకం ।
యది యోన్యాం ప్రముంచామి ధ్యాయే బ్రహ్మ సనాతనం ॥

అథ జంతుః స్త్రీయోనిశతం యోనిద్వారి సంప్రాప్తో యంత్రేణాపీడ్యమానో
మహతా దుఃఖేన జాతమాత్రస్తు వైష్ణవేన వాయునా సంస్పృశ్య తదా
న స్మరతి జన్మమరణం న చ కర్మ శుభాశుభం ॥ ॥ 4 ॥

శరీరమితి కస్మాత్ సాక్షాదగ్నయో హ్యత్ర శ్రియంతే జ్ఞానాగ్నిర్దర్శనాగ్నిః
కోష్ఠాగ్నిరితి । తత్ర కోష్ఠాగ్నిర్నామాశితపీతలేహ్యచోష్యం
పచతీతి । దర్శనాగ్నీ రూపాదీనాం దర్శనం కరోతి ।
జ్ఞానాగ్నిః శుభాశుభం చ కర్మ విందతి యస్త్రత ।
త్రీణిస్థానాని భవంతి హృదయే దక్షిణాగ్నిరుదరే గార్హపత్యం
ముఖమాహవనీయాత్మా యజమానో బుద్ధిః పత్నీం మనో బ్రహ్మానిధాయ
లోభాదయః పశవో ధృతిర్దీక్షా సంతోషశ్చ
బుద్ధీంద్రియాణి యజ్ఞపాత్రాణి కర్మేంద్రియాణి హవీంషి శిరః
కపాలం కేశా దర్భా ముఖమంతర్వేదిః చతుష్కపాలం
శిరః షోడశ పార్శ్వదంతోష్ఠపటలాని సప్తోత్తరం
మర్మశతం సాశీతికం సంధిశతం సనవకం స్నాయుశతం
సప్త శిరాశతాని పంచ మజ్జాశతాని అస్థీని చ హ
వై త్రీణి శతాని షష్టిశ్చార్ధచతస్రో రోమాణి కోట్యో
హృదయం పలాన్యష్టౌ ద్వాదశ పలాని జిహ్వా పిత్తప్రస్థం
కఫస్యాఢకం శుక్లం కుడవం మేదః ప్రస్థౌ ద్వావనియతం
మూత్రపురీషమాహారపరిమాణాత్ । పైప్పలాదం మోక్షశాస్త్రం
పరిసమాప్తం పైప్పలాదం మోక్షశాస్త్రం పరిసమాప్తమితి ॥

ఓం సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై ।
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి గర్భోపనిషత్సమాప్తః**